క్లుప్తంగా

విద్యుత్ లేక ఎండుతున్న మిరప నారు



ఖానాపురం : మండలంలోని కొత్తూరు గ్రామ పంచాయతీ పరిధిలో పంటలు ఎండిపోతున్నా విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో వ్యవసాయ బావులు, ఓ రైస్ మిల్లుకు ఒకే ట్రాన్స్‌ఫార్మర్ ఉండడంతో ఇబ్బందులు తలెత్తుతున్నట్లు రైతులు కోటి, అశోక్ తదితరులు పేర్కొంటున్నారు. సదరు రైస్ మిల్లు యజమానితో అధికారులు కుమ్మక్కై విద్యుత్ సరఫరా చేయడం లేదని చెబుతున్నారు. ఐదు రోజులుగా విద్యుత్ లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

10/10 జీపీఏ సాధించాలి



పర్వతగిరి : విద్యార్థినులు బాగా చదివి 10/10 జీపీఏ సాధించాలని జిల్లా అధికారి కె.ఫ్లోరెన్స్ సూచించారు. ఈ మేరకు మండలంలోని కేజీబీవీ, టీఎస్ఎంఎస్ బాలికల హాస్టల్స్‌ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వంట గది, వసతి గృహాలు, భోజనశాలను పరిశీలించి, రిజిస్టర్లు, రికార్డులను తనిఖీ చేశారు. విద్యా ప్రమాణాలు మెరుగుపడేందుకు కృషి చేయాలన్నారు. టీఎస్ఎంఎస్ హాస్టల్‌లో విద్యార్థులతో మాట్లాడి మంచి మార్కులతో పాస్ కావాలని సూచించారు. అనంతరం భోజనాన్ని పరిశీలించారు.

అడ్మిషన్లకు చివరి అవకాశం

వర్ధన్నపేట : వర్ధన్నపేటలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్సియల్ బాలుర స్కూల్, కళాశాలలో అడ్మిషన్లు పొందడానికి ఈ నెల 16 వరకు చివరి అవకాశం ఉందని ప్రిన్సిపాల్ ఎం.సుంకన్న బుధవారం ప్రకటనలో తెలిపారు. ఐదో తరగతిలో ముస్లిం విద్యార్థులు, ఇంటర్ మొదటి సంవత్సరంలో బీసీ-4, ఎస్సీ-3, ఓసీ-2తో పాటు ముస్లింలకు సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. మరిన్ని వివరాలకు 79950 57982, 99664 18025, 90007 12605 ఫోన్‌ల ద్వారా సంప్రదించవచ్చన్నారు.

దివ్యాంగులకు పరీక్షలు

వర్ధన్నపేట : వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం దివ్యాంగులకు సదరం క్యాంపులో వైద్యులు చందు నాయక్, నర్సింహారెడ్డి, వేణు, భరత్ ఆధ్వర్యంలో 90 మందికి దివ్యాంగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. అర్హులైన వారికి డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లను అందించనున్నారు. ఈ శిబిరంలో డీఆర్‌డీఏ సదరం విభాగం అధికారులు రవి, కిరణ్, శైలజ పాల్గొన్నారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నర్సింహస్వామి ఈ శిబిరాన్ని పర్యవేక్షించారు.

పెర్కవేడులో వైద్యశిబిరం

రాయపర్తి : మండలంలోని పెర్కవేడు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో బుధవారం వైద్యశిబిరం ఏర్పాటు చేయగా సర్పంచ్ చిన్నాల తారశ్రీరాజబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

గటిక నర్సయ్యకు నివాళి

పర్వతగిరి : మండలంలోని చింతనెక్కొండలో కమ్యూనిస్టు నాయకుడు గటిక నర్సయ్య వర్ధంతిని బుధవారం నిర్వహించారు. కందిక చెన్నకేశవులు, నెక్కొండ గ్రామీణ హితకకారి సేవా సంఘం బ్రాంచ్ చింత నెక్కొండ అధ్యక్షుడు గటిక మల్లయ్య పాల్గొని నర్సయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కీర్తినగర్‌లో చోరీ

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్‌లోని కీర్తినగర్ కాలనీలో బుధవారం చోరీ జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. రిటైర్డ్ ఉద్యోగి కొయ్యడ రాంచంద్రమూర్తి, ప్రభుత్వ ఉద్యోగి ఉమాదేవి దంపతులు. రాంచంద్రమూర్తి భూపాలపల్లికి వెళ్లగా, ఉమాదేవి తాళం వేసి బయటకు వెళ్లారు. మధ్యాహ్నం సమయంలో దొంగలు ఇంటి వెనుక నుంచి వచ్చి కిటికి ఇనుప చువ్వలు పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. రెండు బీరువాలను తెరిచి రూ.12 వేల విలువైన వెండి దేవతామూర్తుల విగ్రహాలు, రూ.20 వేల నగదు ఎత్తుకెళ్లారు. బీరువా లాకర్‌ను పగులగొట్టడానికి ప్రయత్నించగా బయట అలికిడి కావడంతో పరారయ్యారు. వారి పక్క ఇంట్లోని ఫణి అనే వ్యక్తికి చెందిన ల్యాప్‌టాప్‌ను కూడా దొంగలు అపహరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు గీసుకొండ ఎస్సై వెంకన్న సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

16న సర్వసభ్య సమావేశం

నెక్కొండ : ఈ నెల 16న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసరావు బుధవారం ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ఎంపీపీ అధ్యక్షతన సమావేశం జరుగుతుందన్నారు.

నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, పాల్గొన్న ఆయా శాఖల అధికారులు

నర్సంపేట : నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించి పనులు పూర్తి చేయించాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు నియోజకవర్గ పరిధిలో నూతనంగా మంజూరైన బీటీ, సీసీ రోడ్ల నిర్మాణ పనుల పురోగతి, అభివృద్ధి పనులపై బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్, ఐటీడీఏ, ఇరిగేషన్, మున్సిపల్, ఆర్అండ్‌బీ శాఖ అధికారులతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలు, అధికారులకు మధ్య సమస్యలు తలెత్తకుండా చూసుకుంటూ పనులు చేయించాలన్నారు. నియోజకవర్గంలో జీఓ విడుదలైన ప్రతి రోడ్డుకు టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఇటీవల మంజూరైన రూ.20కోట్ల నిధులను పట్టణంలోని బీటీ రోడ్లు, అంతర్గత సీసీ రోడ్ల మరమ్మతులు, డ్రెయినేజీ పనుల నిర్మాణాలకు ఉపయోగించాలని తెలిపారు. పనుల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోయిన, నిర్లక్ష్యం వహించిన సంబంధిత అధికారులు, సిబ్బందిపై తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈలు, డీఈలు, మండలాల ఏఈలు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

నర్సంపేట పట్టణంలోని పదో వార్డు వివేకానంద కాలనీ, శివనగర్, పోచమ్మకాలనీ ఏరియాలలో సీసీ రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణానికి టీయూఎఫ్ఐడీసీ ద్వారా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నిధులను మంజూరు చేయించారు. ఈ మేరకు స్థానిక కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్ ఆధ్వర్యంలో వార్డు ప్రజలు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నెరవేరనున్న సొంతింటి కల



దుగ్గొండి: మందపల్లిలో గృహలక్ష్మి పనులను ప్రారంభిస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్

దుగ్గొండి : ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కల నెరవేరబోతుందని జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మందపల్లి గ్రామంలో గృహలక్ష్మి ద్వారా మంజూరైన ఇంటి నిర్మాణ పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ కాట్ల కోమల, పీఏసీఎస్ చైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావు, కాట్ల భద్రయ్య, కంచరకుంట్ల శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ మొగ్గం మహేందర్, బానోత్ రవీందర్ నాయక్, ఎంపీటీసీ పిండి కుమారస్వామి, రజినీకర్‌రెడ్డి, సింగతి రాజన్న, నూతన కంటి శ్రీనివాస్, భరత్ పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకాన్ని వినియోగించుకోవాలి

చెన్నారావుపేట : మండలంలోని పాతముగ్దుంపురం పంచాయతీ పరిధిలో గృహలక్ష్మి పథకం పనులను సర్పంచ్ సుంకరి లావణ్యసాంబయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సుంకరి సుశీల ఇంటి నిర్మాణ భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ జక్క అశోక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు సయ్యద్‌బషీర్, కార్యదర్శి పోలేపల్లి రమేష్, చేరిపెల్లి రాజు, సుంకరి రాజు, నాంపల్లి రాములు, కొయ్యల భాస్కర్, మంచిక సదానందం, కల్వచర్ల సదానందం, వెంకన్న, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

సంగెం: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ కళావతి అన్నారు. బుధవారం మండలంలోని ఆయా గ్రామాల్లో పలువురు గృహలక్ష్మి లబ్దిదారుల ఇంటి నిర్మాణానికి ముగ్గుపోసి భూమి పూజ నిర్వహించగా ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో గృహలక్ష్మి ఇంటి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో ఎంపీపీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గుండేటి బాబు, ఉప సర్పంచ్ కక్కెర్ల శరత్, బీఆర్ఎస్ అధ్యక్షుడు అప్పె నాగార్జున శర్మ, మండల నాయకులు కోడూరి సదయ్య, మోహన్, రాజు, సంపత్, లక్ష్మీనర్సయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రులను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



రాయపర్తి: మాట్లాడుతున్న ఎస్సై విజయ్‌కుమార్

దుగ్గొండి : గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్సై పరమేష్ అన్నారు. పోలీస్‌స్టేషన్‌లో ముస్లిం, హిందూ సంఘాల బాధ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. గణపతి నవరాత్రి ఉత్సవాలకు అందరూ సహకరించాలన్నారు. ఉత్సవాలు నిర్వహించే వారు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆయన సూచించారు.

రాయపర్తిలో..

రాయపర్తి : గణపతి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్సై దేశిని విజయ్‌కుమార్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని కేశవాపురం, ఊకల్ గ్రామస్తులతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.

పోషణ మాస వేడుకలు



చెన్నారావుపేట : మండలంలోని శంకరం తండా, మామిండ్లపల్లి గ్రామాల అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం పోషణ మాసాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతాలు చేశారు. అనంతరం సూపర్‌వైజర్ మంజుల మాట్లాడారు. ఇంటి పెరట్లో ఆకు కూరలు పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో టీచర్లు కత్తి సుగుణ, వినోద, సుజాత, విజయ, రమ, కృష్ణవేణి, రజిత, సాంబలక్ష్మి, రాధిక, సంధ్యారాణితో పాటు తదితరులు పాల్గొన్నారు.

బీమా నగదు అందజేత



సంగెం : మండలంలోని కుంటపల్లి గ్రామానికి చెందిన బాధిత కుటుంబాలకు ఏకశిల పురుషుల పొదుపు సంఘం పాలకవర్గం బీమా నగదు అందజేశారు. సంఘంలో సభ్యులైన చిలువేరు సత్యం, కడమంచి సారంగం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. అభయనిధి, బీమా మొత్తం కలిపి సత్యం నామిని సదాలక్ష్మికి రూ.88,409, సారంగం నామిని స్వరూపకు రూ.71,402 బీమా నగదు బుధవారం సంఘ కార్యాలయంలో అందజేశారు. సంఘం అధ్యక్షుడు చిర్ర మొగిలి, ఉపాధ్యక్షుడు కాగితాల జగన్నాథచారి, డైరెక్టర్లు బొజ్జ సురేష్, చింతాకుల సురేందర్, ప్రకాష్, చంద్రకాంత్, మెట్టుపల్లి బాబు, ఇంద్రయ్య, శ్రీనివాస్, రమేష్, గణకుడు కూచన కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

'హామీలను విస్మరించిన బీఆర్ఎస్'



కేంద్ర పథకాలను వివరిస్తున్న విజయ్‌చందర్‌రెడ్డి

సంగెం : బీఆర్ఎస్ ఇళ్లులేని పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని 2014 ఎన్నికల్లో హామీ ఇచ్చి విస్మరించిందని బీజేపీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పెసరు విజయ్‌చందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నార్లవాయిలో మహా జన సంపర్క్ అభియాన్‌లో కేంద్రంలో మోదీ తొమ్మిదేళ్లలో అందించిన సుపరిపాలన, అమలు చేసిన సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి వివరించి ఈ సారి బీజేపీకి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మోదీ 4 కోట్ల ఇళ్లు నిర్మించారని తెలంగాణలో సీఎం కేసీఆర్ పేదలను మోసం చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని అర్హులందరికి దళిత బంధు, బీసీబంధు, డబుల్ బెడ్రూం ఇళ్లు, నిరుద్యోగ భృతితో పాటు ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతనే ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. బుట్టి కుమారస్వామి, శ్రీనివాస్, శేషాద్రి, వీరయ్య, వెంకన్న, చంద్రమౌళి, సతీష్, ముకుందం, కొమ్మాలు, సారమ్మ, శ్రీనివాస్ రాజమౌళి, రవిరాజు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె



వర్ధన్నపేట: సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

వర్ధన్నపేట : వర్ధన్నపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె కొనసాగుతుంది. బుధవారం నిర్వహించిన సమ్మె శిబిరాన్ని జిల్లా కార్యదర్శి రాజేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ సమ్మెలో రేణుక, రాజ, అరుణ, సుజాత, నీలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల వినూత్న నిరసన

పర్వతగిరి : తమ సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ టీచర్లు సమ్మె చేపట్టారు. బుధవారం సమ్మెలో భాగంగా చెవిలో పూలతో వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు రుక్మిణి, ఉపాధ్యక్షురాలు భవాని, లక్ష్మీదేవి, కోశాధికారి లక్ష్మి, జిల్లా కమిటీ మెంబర్ అనిత, అంగన్‌వాడీ టీచర్లు స్వరూప, లత, నీలా, జ్యోతి, కవిత, శారద, విజయ, అరుణ, మంజుల పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు

సంగెం : తమ సమస్యల పరిష్కారానికి అంగన్‌వాడీ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం మూడో రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు సీఐటీయూ మండల కన్వీనర్ దుపాకి రాజు సంఘీభావం తెలియజేసి మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షురాలు సత్యవతి, వనజ, నీరజ, వినోద, కొమురమ్మ, మమత, విజయ, ప్రేమలత, స్వరూప, భిక్షమ్మ, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నియామకం

నర్సంపేట రూరల్ : యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నర్సంపేట మండలం లక్నెపల్లి గ్రామానికి చెందిన ఎంబాడి శివగణేష్‌ను నియమించినట్లు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు.

ఉద్యమకారుల సంఘం కమిటీ ఎన్నిక

చెన్నారావుపేట : తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల కమిటీని బుధవారం ఎన్నుకున్నట్లు ఆ సంఘం డివిజన్ అధ్యక్షుడు టీకుల స్వామి తెలిపారు. మండల అధ్యక్షుడిగా లింగగిరి గ్రామానికి చెందిన కడగండ్ల యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా కోనాపురం గ్రామానికి చెందిన కొడగాని రాజిరును నియమించారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా కృష్ణారెడ్డి

రాయపర్తి : కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా రాగన్నగూడేనికి చెందిన సరికొండ కృష్ణారెడ్డిని ఎన్నుకున్నట్లు బుధవారం ఆయన తెలిపారు.

వైభవంగా బోనాలు

సంగెం : మండల కేంద్రంలో బోనాల పండుగను బుధవారం వైభవంగా నిర్వహించారు. పోచమ్మకు నైవేద్యం సమర్పించారు.

అభినందన

నర్సంపేట : జిల్లా స్థాయి సైన్స్ సెమినార్-2023లో మాంటిస్సోరి హైస్కూల్ విద్యార్థి రాగల్ల పూజ అత్యంత ప్రతిభ కనబర్చింది. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల చైర్మన్ ఎర్ర జగన్ మోహన్‌రెడ్డి, డైరెక్టర్ ఊర్మిళాదేవి, ప్రిన్సిపాల్ కడియం శ్రీనివాస్, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

అభివృద్ధిపై సమీక్ష

పర్వతగిరి : మండలంలోని నారాయణపురంలో బుధవారం అభివృద్ధి కార్యక్రమాలపై బాల్లె వెంకట్‌రాజు, కరిమిళ్ల దుర్గారావు సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఉచిత డ్రైవింగ్ లెర్నింగ్ లైసెన్స్ మేళా

రాయపర్తి : మండలకేంద్రంలో ఎర్రబెల్లి దయాకర్‌రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ లెర్నింగ్ లైసెన్స్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి కోరారు. బుధవారం మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన పలువురు డ్రైవింగ్ మేళాలో పాల్గొనగా వారికి లెర్నింగ్ లైసెన్స్‌లను అందించారు.

ప్లాస్టిక్‌ను నిషేధించాలి

రాయపర్తి : మండలంలోని కొలన్‌పల్లి గ్రామంలో శివశక్తి గోశాల ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్లాస్టిక్‌ను నిషేధించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు.

ఉత్తమ్‌రావును కలిసిన వెంకటేశ్వర్లు

పర్వతగిరి : వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జి(ఏఐసీసీ అబ్జర్వర్) రవీందర్ ఉత్తమ్‌రావు దాల్విని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అబ్బపురి వెంకటేశ్వర్లు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ఎర్రబోయిన సాంబరాజుయాదవ్ ఉన్నారు.

క్రీడావస్తువుల బహూకరణ

పర్వతగిరి : మండలంలోని కల్లెడ ఆర్‌డీఎఫ్ వనిత అచ్యుతపాయి జూనియర్ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థి ప్రవీణ్ క్రీడావస్తువులు బహూకరించారు. జనార్దన్, యాకాంబ్రం, రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

అధ్యాపకుల బదిలీలు చేపట్టాలని విజ్ఞప్తి

రాయపర్తి : జూనియర్ కళాశాలల్లో విధులు నిర్వహిస్తున్న అధ్యాపకుల బదిలీలను వెంటనే చేపట్టాలని బుధవారం మండలకేంద్రంలోని జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జయకుమారికి అధ్యాపకులు వినతిపత్రం అందజేశారు.


బియ్యం అందజేత

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లికి చెందిన తీగల్ల పుల్లమ్మ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ, ఎన్ఎస్‌యూఐ నాయకులు పరామర్శించి 50 కిలోల బియ్యం అందించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

రాయపర్తి : మండలకేంద్రంలోని కొత్తరాయపర్తికి చెందిన గారె యాకయ్య బుధవారం మృతిచెందగా ఆయన మృతదేహం వద్ద ఎర్రబెల్లి దయాకర్‌రావు ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు, అలాగే బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి




అభివాదం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

నర్సంపేట : ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దళితరత్న కల్లెపల్లి ప్రణయ్‌దీప్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్(ఎంఎస్ఎఫ్) ఆధ్వర్యంలో విద్యార్థి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18నుంచి నిర్వహించే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాల్సిన నైతిక బాధ్యత బీజేపీపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడు మంచాల హరినాథ్, ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు దిడ్డి పార్థసారథి, పీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి గుర్రం అజయ్, ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా సహకార్యదర్శి మార్త నాగరాజు, బీఆర్ఎస్‌వీ డివిజన్ అధ్యక్షుడు సదిరం వినయ్, తదితరులు పాల్గొన్నారు.

ఆలోచించి 'అభివృద్ధికి' ఓటు వేయండి

బీజేపీ రాష్ట్ర నాయకుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి



పార్టీలో చేరిన వారితో బీజేపీ రాష్ట్ర నాయకుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి

దుగ్గొండి : నియోజకవర్గం అభివృద్ధి కావాలంటే ఎవరి వల్ల సాధ్యమవుతుందో ఆలోచించి ఓటు వేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి ప్రజలను కోరారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో బుధవారం వివిధ పార్టీలకు చెందిన పలువురు రేవూరి సమక్షంలో బీజేపీలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. సుపరిపాలన కోసం ప్రజలు తగిన నిర్ణయం తీసుకునే సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చుక్క రమేష్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు నల్లబెల్లి సుదర్శన్, గోగుల ప్రకాష్‌రెడ్డి, రడం రమేష్, అనగోని క్రాంతి, రడం రాజేందర్, నిరంజన్‌రెడ్డి, కొంద్ర సూరయ్య, కొంరెల్లి, కొత్తపెల్లి రాజమౌళి, సొడారపు సారంగపాణి, రెడ్డి అశోక్ పాల్గొన్నారు.

'ఆయుష్మాన్ భవ'ను వినియోగించుకోవాలి



నర్సంపేట రూరల్: ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని ప్రారంభించిన సూపరింటెండెంట్ గోపాల్



పర్వతగిరిలో..



వర్ధన్నపేట: టెలికాన్ఫరెన్స్‌ను వీక్షిస్తున్న వైద్యులు



చెన్నారావుపేట: ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యులు, సర్పంచ్, సిబ్బంది

నర్సంపేట రూరల్ : కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముచే వర్చువల్ పద్ధతిలో ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని బుధవారం జిల్లా ఆస్పత్రిలో ప్రారంభించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగాన్ని వైద్యులు, సిబ్బంది వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ గోపాల్ మాట్లాడుతూ.. మోదీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 13 నుంచి అక్టోబర్ 2 వరకు ఆయుష్మాన్ భవ పేరుతో వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆర్ఎంఓ మనోజ్‌లాల్, డాక్టర్ విరీన్, రాజ్‌కుమార్, వార్డు కౌన్సిలర్ రుద్ర మల్లేశ్వరీ, బీజేపీ పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్, నాయకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో బుధవారం ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని డాక్టర్ సరోజ, సర్పంచ్ మల్లయ్య ప్రారంభించారు. అనంతరం హెల్త్ కార్డుల పంపిణీ, ప్రతీ వారం హెల్త్ మేళా, అక్టోబర్ 2వ తేదీన ఆయుష్మాన్ సభ ఏర్పాటు, ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం, స్వస్తి అభియాన్, బ్లడ్ డొనేషన్‌పై అవగాహన కల్పించారు. సీహెచ్ఓ వెంకటేశ్వర్లు, స్టాఫ్ నర్సు స్వరూపరాణి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరిలో..

పర్వతగిరి : ప్రజలు ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గటిక సుషమ్మమహేష్ అన్నారు. ఈ మేరకు మండలంలోని చింతనెక్కొండ గ్రామంలో బుధవారం ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ నవ్యకృష్ణ, ఏఎన్ఎం శారద, రెండో ఏఎన్ఎం రజిత, ఆశ వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భవ టెలీకాన్ఫరెన్స్ వీక్షణ

వర్ధన్నపేట : ఆయుష్మాన్ భవ టెలికాన్ఫరెన్స్‌ను బుధవారం వర్ధన్నపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో వైద్యులు వీక్షించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నర్సింహస్వామి మాట్లాడుతూ.. సీహెచ్‌సీలో అందిస్తున్న వివిధ వైద్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. పలు రకాల వ్యాధులు, వాటి నిర్ధారణ పరీక్షలు, ఓపీ సేవలు, ఇన్ పేషెంట్ సేవలు తదితర వాటిని వివరిస్తామన్నారు.

దుగ్గొండిలో..

దుగ్గొండి : ఆయుష్మాన్ భవ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య సేవలు పొందాలని ఎంపీపీ కాట్ల కోమల అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్మాన్ భవ ఆరోగ్య మేళాను ఆమె బుధవారం ప్రారంభించారు. సమావేశంలో డాక్టర్ కిరణ్‌రాజు, హెచ్ఈఓ సాంబయ్య, స్టాఫ్ నర్సు సబిత, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మె విరమణ



గీసుకొండ : నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కింద వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ సమ్మెను విరమించారు. తమ సమస్యల పరిష్కారానికి 13 రోజులుగా సమ్మె చేస్తుండగా బుధవారం హైదరాబాద్‌లో డైరెక్టర్ ఆఫ్ హెల్త్(డీహెచ్) తో సంఘం నాయకులు చర్చలు జరిపారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని సమ్మె విరమించాలని డీహెచ్ కోరడంతో సమ్మె విరమించినట్లు ఎన్‌హెచ్ఎం ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామా రాజేశ్‌ఖన్నా తెలిపారు. ఈ మేరకు సమ్మె విరమణ పత్రాన్ని డీఎంహెచ్ఓ డాక్టర్ కె. వెంకటరమణకు సంఘం నాయకులతో కలిసి వెళ్లి అందించారు.